జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 22 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6



# మొదలైన తెలంగాణ పూల పండుగ

- అట్టహాసంగా ఈనెల 30 వరకు బతుకమ్మ సంబురాలు
- ఆడిపాడుతున్న ఆడ బిడ్డలు
- ఎటు చూసినా పూల సందడే



**భద్రాచలం ,సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి :** సింగిడిలో రంగులనే దూసితెచ్చి... తెల్లచంద్రుడిలో వెన్నెలనే తీసుకొచ్చి పచ్చి తంగెడుతో గుమ్మాడి పూలు చేర్చి బంగారు బతుకమ్మను ఇంటిలో పేర్చి పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ. సాంస్కృతిక, సంప్రదాయ సమాహారం, ప్రకృతి సంపదకు నీరాజానం అర్పిస్తూ పిత్రు అమావాస్య నాడు మిగతా 2 లో...

- కనుమరుగు కానున్న ఇల్లందు ఏరియా?
- అధికారుల అలసత్వమా? పాలకుల నిర్లక్ష్యమా?
- సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇల్లందు
- నాడు కళకళ.. నేడు వెలవెల
- జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసి) ఇక కష్టమేనా?
- అనుమతులను భూచిగా చూపెడుతున్నారా?
- సెప్టెంబర్ లోనే జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ ప్రారంభమేమైందో?
- అధికారుల మాటలు నీటిమీద రాతలేనా!
- 1889లో బొగ్గు నిక్షేపాలు ఇల్లందులోనే ప్రారంభం
- జేకే5 ఓసిలో ఉత్పత్తి కానీ బొగ్గు
- కెఓసిలోనూ అంతంత మాత్రంగానే బొగ్గు ఉత్పత్తి
- బొగ్గు గ్రేడింగ్ ప్రభావం పడుతున్న వైనం
- కెఓసి పిట్ 3 ప్రారంభంలోనూ జాప్యం?
- పుట్టినిల్లు భవిష్యత్ ధోకా ఉండదని ఏళ్ల తరబడి ప్రగల్బాలు?
- కొన్ని నెలల క్రితం సిహెచ్పి బంద్.. మళ్ళీ ప్రారంభం
- జెకె 5 ఓసిలోని కార్మికులు ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ పై బదిలీ
- యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తి?
- జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ ప్రైవేట్ సంస్థకు కేటాయింపు
- యాజమాన్యం ఏలా స్పందించేనో!
- పాలకుల వైఖరి ఏమిటో?
- ఉత్కంఠ రేపుతున్న ఇల్లందు ఏరియా మనుగడ




# చరిత్ర పుటల్లోకి...
# బొగ్గుట్ట (ఇల్లందు)..?

**ఇల్లందు, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** సింగరేణి పుట్టి 11 ఏరియాలలో వ్యాపించి, ప్రస్తుతానికి సుమారుగా 40 వేలకు పైగా కార్మికులు, సుమారుగా 30 వేలకు పైగా కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న సంస్థ సింగరేణి. అధికారుల అలసత్వం.. పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు ఇల్లందు ఏరియా కనుమరుగయి, చరిత్ర పుటల్లోకి వెళ్లే పరిస్థితి నెలకొంది. సుమారుగా 130 ఏళ్లకు పైగా చరిత్ర ఇల్లందుకు ఉంది. 1886కు ముందు భద్రాచలం వెళ్తూ వంట చేసే క్రమంలో భూమిలో నుంచి మంటలు రావడంతో ఆ విషయాన్ని బ్రిటిష్ వారికి వారికి చెప్పడంతో ప్రతినిధులను పంపి సర్వే చేయగా భారీగా బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు జియో లాజిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియం కింగ్ కనుగోన్నారు. అప్పుడు హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి బొగ్గు త్రవ్వకాలను ప్రారంభించారు. కార్యక్రమ దక్కన్ కంపెనీ పేరును సింగరేణి కంపెనీ లిమిటెడ్ గా మార్చి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో సర్వే నిర్వహించి బొగ్గు నిక్షేపాలను కనుగొనడం జరిగింది. ఇల్లందు ఏరియాలో స్ట్రట్ ఫిట్, జెకె 1,2,3, 4,5, 29 డిప్ గనులతో పాటు మరికొన్ని గనులను ఒక్కొక్కటిగా మూసివేస్తూ ఓసి 1,2 లను ఏర్పాటు చేసి కొంతకాలంలోనే ఓసి 2 ను సైతం మూసివేయడం జరిగింది. ఇల్లందులో అపార బొగ్గు నిక్షేపాలు

మిగతా 2 లో...

# అటవీ శాఖలో అక్రమ వసూళ్లు...

- ఆయన రూటు సప"రేటు"...
- చెట్టుకో రేటు..
- పుట్టకో రేటు...
- బీట్ ఆఫీసర్ల బరితెగింపు.
- కుదిరితే క్యాష్..
- కుదరకపోతే ఫోన్ పే, గూగుల్ పే.




**పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** అడవికి రక్షణగా ఉండాల్సిన అటవీశాఖలో ఆ బీట్ ఆఫీసర్ తన విధి నిర్వహణను గొడ్డలికాటుకి వదిలేసి కాసులు ఏరుకుంటున్నాడు. పినపాక మండల పరిధిలో కొందరు

మిగతా 2 లో...

# దసరాకైనా" రోడ్డు "దశ మారేనా..

- బతుకమ్మ తీసుకొచ్చే మహిళలకు ఇబ్బంది తప్పవా..
- కొత్తగూడెంలో గుంటలమయమైన ప్రధాన రోడ్డు
- తాత్కాలికంగా అయినా రోడ్డు మరమ్మతులు జరిగేనా



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** కొత్తగూడెంలో ఉన్న ప్రధాన రహదారి గుంటల మయమై ప్రమాదకరంగా ఉన్నది. రామవరం బ్రిడ్జి పరిస్థితి అలాగే ఉండగా, మొరేడు బ్రిడ్జిపై కూడా రోడ్డు అద్వానంగా పెద్ద గుంటల మాయమై ఉన్నాయి. మెయిన్ రోడ్డుపై అలాగే రోడ్లు ఉన్నాయి , బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ప్రధానంగా ఉన్న మొరేడువాగు వద్ద బతుకమ్మలను సాగనపడానికి కొత్తగూడెం చుట్టుపక్కల నుంచి మహిళలు భారీ సంఖ్యలో బతుకమ్మలతో అక్కడికి చేరుకుంటారు. రోడ్డు పరిస్థితి ఇలా ఉండటంతో ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. దసరా కైనా రోడ్ల దశమారెనో వేచి చూడాలి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## అటవీ శాఖలో అక్రమ వసూళ్లు.

(మొదటి పేజీ తరువాయి...)

కిందిస్థాయిఅటవీ శాఖ అధికారుల అవినీతి భాగోతానికి అడ్డు అదుపే లేకుండాపోతోంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన బీట్ ఆఫీసర్లు అడ్డగోలు దందాలకు ఎగబడుతున్నారు.

### మితిమీరిపోతున్న ఆగడాలు...

అవినీతిలో ఆరితేరిన బీట్ ఆఫీసర్ల ఆగడాలు మితిమీరి పోతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి.అడిగినంత ఇస్తే సరే లేదంటే పోడు భూములలో కందకాలు తవ్వుతూ గిరిజనులను ముప్పుతిప్పలు పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మామిడికాయలు, నాటు కోళ్లు, మేకపోతులు ఇలా అందినకాడికి దండుకోవడం ఆయనకు అలవాటుగానే మారిందంటున్నారు.ఇప్పటికే కొందరు పోడు సాగుదారులను బెదిరింపులకు గురి చేసిన దాఖలాలు ఉన్నాయి.అక్కడ ఈ సారు పేరు చెబితేనే అంతా హాడలెత్తి పోతున్నారు.ఆయన అవినీతి ధనదాహానికి తన భార్య చరవాణి నెంబర్ కి పంపిన లావాదేవీలు బాధితుల దగ్గర ఉన్నాయని సమాచారం.అటవీ శాఖలో ఓ అధికారితో రహస్య సంబంధాలను కొనసాగిస్తూ నెలనెలా వసూళ్ల దందాకు ఎగబడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఈ కారణంగానే ఆయన అవినీతి అక్రమాలకు అడ్డుచెప్పే వారే కరువవుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండలంలో అక్కడ పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులపై తమ ప్రతాపం చూపుతున్న అటవీ అధికారి అవినీతికి మాత్రం చెక్ పెట్టే వారే లేరన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీట్ ఆఫీసర్ బాధితులు సాక్షాదారాలతో జిల్లా అటవీ శాఖ అధికారికి, ఏసీబీ అధికారులకు సమాచారం అందజేయనున్నట్లు వినికిడి.

## మొదలైన తెలంగాణ పూల పండుగ



(మొదటి పేజీ తరువాయి...)

బతుకమ్మ పండుగ సంబురాలు మొదలయ్యాయి. చిన్నా, పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా ప్రతీ ఒక్క ఆడబిడ్డ పూలతో సుందరంగా బతుకమ్మను తయారు చేసి అంతే అందంగా ముస్తాబవుతారు. తెలంగాణ జీవనాడితో విడదీయరాని అనుబంధం పెనవేసుకున్న ఈ బతుకమ్మ సంబురాలు ఈ నెల 21 నుండి 30వ తేది వరకు అట్టహాసంగా పూల గంధాల గాలుల నడుమ జరగనున్నాయి.

**తొమ్మిది రోజులు పూల పండుగ :** బతుకమ్మ పూల పండుగను తొమ్మిదిరోజుల పాటు నిర్వహిస్తారు. తొమ్మిది రకాలైన పూలతో తొమ్మిది రూపాల్లో అమ్మవారిని అలంకరించడం అనవాయితీగా వస్తోంది. కానీ ఈ ఏడాది మాత్రం ఒక్క రోజు అదనంగా నిర్వహించాలని పండితులు చెబుతున్నారు. తొలిరోజైన 21వ తేదిన ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిదిరోజుల పాటు అడబిడ్డలంతా ఆడిపాడుతూ రంగురంగుల పూలతో బతకమ్మలను పేర్చి చక్కటి వస్త్రధారణతో ఓ వేదికను సిద్ధం చేసుకుని అక్కడ పేర్చి దాని చుట్టూ తిరుగుతూ బతుకమ్మ సంప్రదాయ పాటలు ఆలపిస్తూ సందడి చేస్తారు.

# చరిత్ర పుట్టల్లోకి బొగ్గుట్ట (ఇల్లందు)...?

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నప్పటికీ అండర్ గ్రౌండ్ బావులకు బదులుగా ఓసీలను ఏర్పాటుచేసి బొగ్గు నిక్షేపాలను అతి తొందరగా తరలిస్తూ కనుమరుగు అయ్యేందుకు కుట్రలు జరిపారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఓసీలలో 100 నుండి 120 మీటర్ల లోతు వరకు బొగ్గు వెలికి తీసి అవకాశం ఉంటుంది. అంటే సుమారుగా 1600 మీటర్ల లోతున ఉన్న బొగ్గులో కేవలం 10 శాతమే తీస్తుండగా మిగిలిన 90 శాతం బొగ్గు భూమిలోనే సమాధి చేస్తున్నారు. గతంలో సుమారుగా 10 వేలకు పైగా కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఏరియా నేడు సుమారుగా 500 లకు పైగా కార్మికులతో వెలవెలబోతుంది. గత కొన్నేళ్ల క్రితం జెకె5 ఓసి కాలం పూర్తి అవడంతో యాజమాన్యం ప్రత్యామ్నాయంగా జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసి) కు ప్రస్తావన తెరమీదకి రావడం జరిగింది. జెకె5 ఓసిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా ముందే నూతన పొడగింపు ప్రాజెక్టు అప్పటి అధికారులు వేగవంతం చేసినప్పటికీ ప్రస్తుత అధికారుల వల్ల ఆ ప్రాజెక్టు ప్రారంభానికి నోచుకోలేదనే అపవాదు లేకపోలేదు. పైగా జెకె5 ఓసి పొడిగింపు ప్రాజెక్టుకు అనుమతులన్నీ వచ్చాయని సెప్టెంబర్ లో పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెప్పినప్పటికి నేటికి ఆ పనులు ప్రారంభం కావడానికి మరికొన్ని అనుమతులు రావాల్సి ఉన్నాయని అధికారులు చెప్పడం కోసమెరుపు. గతంలో సెప్టెంబర్ నెలలో నూతన ఓసి పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెప్పిన కానీ నూతనంగా మరికొన్ని అనుమతులను బూచిగా చూపెడుతున్నారా అని, అధికారుల మాటలు నీటి మీద రాతలేనా అని కార్మికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి జెకె5 ఓసిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా బంద్ అయిందని, ఇక ఇల్లందు ఏరియాకు తలమానికంగా ఉన్న కోయగూడెం ఓసిలో కూడా బొగ్గు అంతంత మాత్రంగానే ఉత్పత్తి అవుతుందని, ప్రధానంగా బొగ్గు గ్రేడింగ్ వల్ల మార్కెట్ లో కొంత ఇబ్బంది కలుగుతున్న మాట వాస్తవమేనని అధికారులు కోరుకుంటున్నారు. ఇల్లందు ఏరియాలో జి13, 14 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి అవుతుందని, అందులో నుంచి సేల్ బొగ్గును వేరు చేయగా



చాలా వరకు వెస్ట్ బొగ్గు మినహా జి14 బొగ్గు చాలా తక్కువ వస్తుందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా గత రెండేళ్ల క్రితమే కెఓసి పిట్ 3 పనులు ప్రైవేట్ సంస్థకు కేటాయించగా అప్పట్లో పలు కార్మిక సంఘాలు ఆందోళనల వల్ల పనులు ప్రారంభం కాలేదు. అయితే కెఓసి పిట్ 3ను సింగరేణి సంస్థ ద్వారానే ఓబీ, బొగ్గును తీయాలని డిమాండ్ చేసినప్పటికి అటు ప్రైవేట్ సంస్థ, ఇటు సింగరేణి సంస్థ ద్వారా నేటికి పనులు ప్రారంభం కాక తీవ్ర జాప్యం జరుగుతుందని కార్మికులు పేర్కొంటున్నారు. మరి ముఖ్యంగా సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాకు ఎలాంటి డోకా ఉండదని కొన్ని ఏళ్ల నుంచి అదికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా కార్మిక సంఘాల నేతలు ప్రగల్బాలు పలకడమే తప్ప, చేసింది ఏమీ లేదని నేడు ఇల్లందు ఏరియా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొన్న కానీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొందని కార్మికులు వాపోతున్నారు. ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసి లో బొగ్గు ఉత్పత్తి రాకపోవడం, కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో సేల్ బొగ్గు వల్ల గ్రేడింగ్ బొగ్గు తక్కువగా రావడంతో అధికారులు ముందస్తుగా ఇల్లందు నుండి వ్యాగన్ల ద్వారా బొగ్గును రవాణా చేసే సిహెచ్పిని కొన్ని నెలల ముందే బంద్ చేసి కొత్తగూడెంకు బొగ్గును తరలించడం జరిగింది. జెకె5 ఓసిలో 90 వేల టన్నుల బొగ్గును వేలం ద్వారా ప్రైవేట్ సంస్థకు కేటాయించడం వల్ల ఈనెల 18 నుంచి మరల సిహెచ్పిని మరల ప్రారంభించి వ్యాగన్ల ద్వారా బొగ్గును రవాణా చేయడం జరుగుతుంది. జెకె 5 ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఈపి ఆపరేటర్లు, టెక్నికల్ ఉద్యోగులను డిప్యూటేషన్ పై ఇతర ఏరియాలకు బదిలీ చేయడం, అక్కడ ఉన్న యంత్రాలను తరలించడం ఇల్లందు ఏరియా కనుమరుగు సంకేతాల అని కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### కార్మిక సంఘాల ఆరాటం.. పోరాటమా!

ఇల్లందు ఏరియా కనుమరుగు కాకుండా కొన్ని కార్మిక సంఘాలు నిరంతరం కృషి చేస్తూ, పోరాటాలకు సైతం సిద్దమైనట్లు సమాచారం. ముఖ్యంగా మరి కొన్ని కార్మిక సంఘాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గతంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచిన వారేవరూ ఇల్లందు ఏరియా భవిష్యత్ కోసం ఏనాడూ ఆరాటపడలేదని కార్మికులు పేర్కొంటున్నారు. గతంలో కొన్ని ఓసిలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు అప్పటి గుర్తింపు సంఘం అనుకూలంగా వ్యవహరించడం వల్లనే ఇల్లందుకు ఇలాంటి పరిస్థితి నెలకొందని కార్మికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2017లో 21 ఇంక్లైన్ గని కాలపరిమితి ముగియడంతో దానిని మూసివేసే క్రమంలో అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం సహకారంతో అప్పటి, ప్రస్తుత మంత్రి తుమ్మల చొరవతో 21 ఇంక్లైన్ గనిని మూసి వేయకుండా మరల కొనసాగించడం జరిగింది. ప్రజాప్రతినిధులు, మంత్రులకు ఇల్లందు ఏరియాపై ఉన్న ఆసక్తి కార్మిక సంఘాలకు లేకపోవడం బాధకరమని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. ప్రస్తుతం ఇల్లందు ఎమ్మెల్యే, మంత్రుల సహకారంతో ఇల్లందు మనుగడ కోసం కృషి చేస్తున్నప్పటికీ అధికారులు వైఖరి మాత్రం ఎవరికీ అంతుపట్టడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు.

### ఇల్లందుకు 2 నూతన గనులు ఎటుపాయే

2014లో ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇల్లందులో జరిగిన సభలో ఇల్లందుకు త్వరలో 2 గనులను ప్రారంభిస్తామని చెప్పి ఏళ్ళు గడుస్తున్న ఇంకా ఆ 2 గనులు ఎటు పోయాయని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. మాటలు చెప్పకుండా చేతుల్లో చూపాలని, కార్మికులను మోసం చేసి, ఇల్లందు ఏరియా పట్ల వారి వైఖరి విరుద్ధంగా ఉందని కార్మికులు ఆరోపణలు చేస్తున్నారు. ఇల్లందు ఏరియా మనుగడ, నూతన గనుల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారని, కార్మికులను సైతం మోసం చేశారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నూతన ప్రాజెక్ట్ ప్రారంభ మేప్పడో

జెకె 5 ఓసి పొడగింపు (పూసపల్లి ఓసి ) ఎప్పుడు ప్రారంభమవుతుందోనని అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతేకాకుండా కెఓసి పిట్ 3 సైతం గతంలో ప్రైవేట్ సంస్థకు కేటాయించడం, పనులు ప్రారంభం కాకపోవడం, ఆందోళనలు, ఉద్యమాల నేపథ్యంలో పనులు ప్రారంభం కాలేదు. నేటివరకు కెఓసి పిట్ 3ని సింగరేణి సంస్థనే బొగ్గు, ఓబీ పనులు చేపట్టాలని డిమాండ్ చేసినప్పటికి పనులు ముందుకు సాగలేదు. ఇంకా గతంలో నూతన ప్రాజెక్టు కోసం అన్ని అనుమతులు వచ్చాయని, సెప్టెంబర్ లో పనులు ప్రారంభమవుతాయని చెప్పిన అధికారులు నేడు మరి కొన్ని అనుమతులు రావాలని అందువల్లనే ప్రాజెక్టు పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పడం కొంత అనుమానాలకు తావిస్తుందనే చెప్పొచ్చు. ప్రస్తుతం ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్లనే నూతన ప్రాజెక్ట్ మరింత కాలయాపన అవుతుందని కార్మికులు పేర్కొంటున్నారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టును ఓబీ, బొగ్గు వెలికి తీసేందుకు ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం జరిగింది. కానీ పనులు మాత్రం నేటికీ ప్రారంభం కాకపోవడం, అనుమతులు రాలేదని అధికారులు చెప్పడం వెరసి ఇల్లందు ఏరియా మనుగడ కోసం సింగరేణి యాజమాన్యం ఎలా స్పందిస్తుందో.. పాలకుల వైఖరి ఏమిటోనన్న ఉత్కంఠ నెలకొంది.

# ఆదివాసి హక్కులను కాపాడుకుంటాం...

- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాల్సిందే
- సుప్రీంకోర్టు ఆదేశాల పాటించాలి
- దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తాం.. ఆదివాసి జేఏసీ నాయకులు

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి :** ఆదివాసి హక్కులను కాపాడుకునేందుకు, ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే వరకు ఉద్యమాన్ని ప్రజల వారీగా రూపొందిస్తామని ఆదివాసీ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న డిమాండ్ నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆకుపచ్చ జండాలతో భారీగా తరలివచ్చిన ఆదివాసిలతో పట్టణమంతా ఆకుపచ్చ రంగుల మారింది. భద్రాచలం రోడ్డు లోని శ్రీ శ్రీ కళ్యాణ వేదిక వద్ద నుండి కొమరం భీం ప్రాంగణం వరకు ఆదివాసి హక్కుల నినాదాలతో ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1976లో తాత్కాలికంగా విద్య పరంగా అప్పుడు రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం వెనకబడిన వారు అనే నెపంతో తాత్కాలికంగా డిఎన్టిలుగా లంబాడీలకు అవకాశం ఇచ్చారన్నారు. అప్పటి నుంచి అదే అదునుగా వారు ఎస్టీలుగా చలామణి అవుతూ రాష్ట్రంలో ఆదివాసీలకు అందాల్సిన ఉపాధి, ఉద్యోగ, అభివృద్ధి పలాలను రిజర్వేషన్లను ఎక్కువగా లంబాడీల అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన ఆదివాసీలు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.





# పేదింటి బిడ్డకు ఎంబీబీఎస్ సీటు

- అభినందిస్తున్న శ్రీ వశిష్ట జూనియర్ కాలేజ్ మియాపూర్ యాజమాన్యం
- ఆనందంలో తండ్రి బూరుగడ్డ సత్యనారాయణ



**పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మద్దెల గూడెం గ్రామానికి చెందిన పేదింటి బిడ్డకు నీట్ 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రభుత్వ వైద్య కళాశాల వికారాబాద్ లో ఫ్రీ ఎంబీబీఎస్ సీటును సాధించాడు, వివరాలకు వెళితే పినపాక మండలం మద్దెల గూడెం గ్రామానికి చెందిన బూరుగడ్డ సత్యనారాయణ కుమారుడు బూరుగడ్డ జగదీష్ 2025 మెడికల్ ఎంట్రన్స్ లో కేటగిరి 208 ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు. తన తండ్రి ఒక సాధారణ వ్యవసాయ కూలీ చిన్న చిన్న వ్యవసాయ పనులు చేస్తూ, కొడుకుని ఎంబిబిఎస్ డాక్టర్ చేయాలనే తన తండ్రి కలను నిజం చేస్తూ బూరుగడ్డ జగదీష్ మెడికల్ సీట్ సాధించి తన తండ్రికి మెడికల్ సీటు రూపంలో గిఫ్ట్ ఇచ్చి వారి కుటుంబంలో ఆనందాన్ని నింపాడు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ, చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసించిన బూరుగడ్డ జగదీష్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు, తర్వాత చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసాన్ని కొనసాగించారు, అనంతరం శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్లో నీట్ ఎంట్రెన్స్ కోచింగ్ తీసుకొని, ప్రభుత్వ మెడికల్ కళాశాల వికారాబాద్ లో ఫ్రీ వైద్య సీటును సాధించి, ప్రతిభ ఉండాలే కానీ పేదరికం లో చదివిన విద్యార్థులు తక్కువేం కాదంటూ జగదీష్ నిరూపించాడు, కుటుంబం పేదరికంలో ఉన్నప్పటికీని మొక్కవోని దీక్షతో పట్టుదలతో తండ్రి కలను సహకారం చేస్తూ, వైద్య (ఎమ్ బి బి యస్ ) సీట్ సాధించటం ఆ కుటుంబం సంతోషించే విషయం, నీట్ 2025 ఎంట్రెన్స్ క్వాలీఫై అయ్యి ఎమ్ బి బి యస్ సీటు సాధించిన భూరుగడ్డ జగదీశ్ కుటుంబ సభ్యుల తోపాటు స్నేహితులు, వారి బంధువులు మరియు శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్ యాజమాన్యం చైర్మన్ ప్రమీల రాణి, జనరల్ మేనేజర్ వంశీ చందు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉపేందర్, ప్రిన్సిపాల్ నవీంద్ర అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బూరుగడ్డ జగదీశ్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి ఇష్టంతో చదివితేనే ఏదైనా సాధించగలమని దీనిఅంతటికీ శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్ యాజమాన్యం అందించిన కోచింగే కారణం అని తెలిపారు.

## అలరించిన ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం సంగీత లహరి



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** పట్టణంలోని గుప్తా కన్వెన్షన్ హాల్లో గాన గాంధర్వుడు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం నటరాజ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంగీత లహరి కార్యక్రమం వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జస్టిస్ భీమపాక నగేష్ మాట్లాడుతూ, తన పాటలతో తెలుగు వారిని ప్రపంచస్థాయిలో గుర్తింపజేసిన ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం సంగీతాన్ని స్మరించుకోవడం, నేను పుట్టిన భద్రాచలంలో ఇంత మంచి కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువ కళాకారుల కీర్తిని పెంచడానికి వేదిక అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుప్తా కన్వెన్షన్ హాల్ అధినేత కటుకూరి ప్రభాకర్ గుప్తా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి, వ్యాపారవేత్త దొడ్డిపట్ల సత్యలింగం, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించనుండటంతో, జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా నేడు 22న సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రేపు జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

## బీసీ గురుకుల వర్కర్ల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి




**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:** జిల్లాలోని బీసీ గురుకుల పాఠశాలల్లో వంట పనులు చేస్తూ తెల్లవారు జామున 4 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు శ్రమిస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నలుగురు కాంట్రాక్టర్లు హాస్టల్స్ నిర్వహిస్తూ, ఒకే విధమైన పనికి వేర్వేరు వేతనాలు చెల్లించడం అన్యాయమని వాపోయారు. కాంట్రాక్టర్లు కమిషన్లు కట్ చేసుకోవడం వల్ల కార్మికులకు తగినంత వేతనం అందటం లేదని ఆరోపించారు. దసరా పండగ సమయంలో కూడా వర్కర్లకు వేతనాలు ఇవ్వక పస్తులు పెట్టించడం దారుణమని అన్నారు. క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఔటస◌ోర్సింగ్ జీ.ఓ. నెం. 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు విడుదల అయ్యేలా కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని, అందరికీ గుర్తింపు చార్డులు జారీ చేసి, వేతనాలను బ్యాంకు ఖాతాల ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు పరచాలని స్పష్టం చేశారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, నాయకులు సంద్ర భూపేందర్, గురుకుల వర్కర్స్ యూనియన్ నేతలు కుసుమ, రమణ, పద్మ, పార్వతమ్మ, రజిని, ఉషారాణి, రమేష్, శ్రీరాములు, యువరాజు, ఈశ్వరి, సుశీల, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మలకు బియ్యం వితరణ



**పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం గడ్డంపల్లి గ్రామంలో రెడ్డి మల్ల సావిత్రి (72) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణం తో మరణించగా ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయం గా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి నగేష్, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు ఎస్సై రవి

- రాష్ట్ర కార్యదర్శి సీతా కుమారి ఆధ్వర్యంలో సంబరాలు.




**జూలూరుపాడు, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో దిశ ఉమెన్స్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర దిశ ఫౌండేషన్ చైర్మన్ ఆదేశానుసారం దిశ ఉమన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ మహిళల ఆధ్వర్యంలో ఆదివారం జూలూరుపాడులో ప్రారంభించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై బాధావత్ రవినీ తన కార్యాలయంలో కలిశారు ఈ సందర్భంగా ఎస్సై మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన ఈ పండుగ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిశ రాష్ట్ర కార్యదర్శి కోడం సీతా కుమారి జిల్లా మహిళా నాయకురాలు కొరసాల నాగమణి మాధవి ధనమ్మ లక్ష్మి మల్లేశ్వరి రాతలు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి



**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, దినసరి కార్మికులు 11 రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఇప్పటికీ స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గూగులోత్ బద్రు నాయక్ తెలిపారు. కార్మికులు చేస్తున్న డి మాండ్లను వెంటనే పరిష్కరించాలని, కనీస వేతన చట్టం అమలు చేయకపోగా ప్రస్తుతం ఇస్తున్న వేతనాలను కూడా తగ్గించి శ్రమ దోపిడీకి పాల్పడటం అమానవీయమని ఆయన విమర్శించారు. కాంట్రాక్ట్, దినసరి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, సమ్మె చేస్తున్న కార్మికులకు సేవాలాల్ సేన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న శిబిరాలను సమీకరించి ఆందోళన మరింత ఉధృతం చేస్తామని బద్రు నాయక్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కూడా వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాత్రికేయుడికి పరామర్శ

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల నమస్తే తెలంగాణ పత్రిక విలేకరి మందపాటి వెంకటరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్ కాగితపు వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కుడికాలు(పోలియో) తొడ వద్ద ఎముక విరిగింది. శస్త్ర చికిత్స అనంతరం సారపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా తోటి విలేకరులతో కలిసి పరామర్శించారు. కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ఈ రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మరింత కుంగ తీసింది. అనంతరం వెంకటరెడ్డి కుటుంబానికి జిల్లాలోని కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గంలోని మండల నమస్తే తెలంగాణ విలేకరుల నుంచి కొంత మొత్తం(రూ. 15వేలు ) సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు వీరు నాయక్, బండారి మహేష్ పాల్గొన్నారు.



# ఆడబిడ్డల పండుగపై నిర్లక్ష్యపు నీడ

- మహిళల కళ్లలో నిరాశ – తెలంగాణ గౌరవానికి భంగం





**టేకులపల్లి, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ఆత్మగౌరవానికి ప్రతీక, మహిళల ఆరాధన పండుగ, చిన్నారుల ఆడబిడ్డల పండుగగా పేరుగాంచిన బతుకమ్మపై ఈసారి అధికారుల నిర్లక్ష్యం ఆవేదన కలిగించింది. పూల పండుగకు నూరేళ్ల చరిత్ర ఉన్నా, ఈసారి గ్రామస్థులు, మహిళలు ఎటువంటి ఏర్పాట్లు లేకుండా బలవంతంగా పండుగను జరపాల్సి వచ్చిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున వేదికలు, దీపాలంకరణలు, తాగునీరు, మైకులు, చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగేవి. కానీ ఈసారి మాత్రం రామాలయం ప్రాంగణంలోని ఇరుకైన ప్రదేశంలో మహిళలు ఆవేదనతో బతుకమ్మను ఆడవలసి వచ్చింది. పెద్దలు, చిన్నవాళ్లు ఒకే స్థలంలో కుక్కినట్టుగా ఉండటంతో పండుగ ఉత్సాహం కనిపించలేదని మహిళలు వాపోయారు.

### మహిళలు మండిపడుతూ మాట్లాడుతూ..

"తెలంగాణ అంటేనే బతుకమ్మ అని నాయకులు గొప్పలు చెబుతారు. కానీ అధికారులకు బతుకమ్మ పండుగపై కాస్తంత శ్రద్ధ కూడా లేదా? రెండు పంచాయతీ కార్యదర్శులు కనీసం విచారించలేదేంటి? మండల ఉన్నతాధికారులు పర్యవేక్షించలేదేంటి?" అని ప్రశ్నించారు.పూలతో అలరారాల్సిన బతుకమ్మలో ఎంగిలి పువ్వులా ఉత్సాహం కరుగిపోయిందని మహిళలు కంటతడి పెట్టారు. "ఆడబిడ్డలను నిరాశ పరచడం అంటే సమాజాన్నే నిరాశ పరచినట్టే. మాటల్లో తెలంగాణ గౌరవం అంటారు, కానీ చేతల్లో మాత్రం నిర్లక్ష్యం తప్ప ఏమీ కనపడట్లేదు" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### మహిళలు ఆగ్రహంగా మాట్లాడుతూ

"ప్రతి ఏడాది బతుకమ్మ ఉత్సవాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. అయితే ఈసారి నిధులు ఎక్కడ పోయాయి?"
"ఎమ్మెల్యే సొంత నియోజకవర్గంలోనూ ఇంత నిర్లక్ష్యం ఉంటే, ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో?"
"ప్రజలకు పండుగను సంతోషంగా జరుపుకునే హక్కు ఉండదు?" అని మండిపడ్డారు.
ప్రజలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు – బతుకమ్మలాంటి పండుగలో నిర్లక్ష్యం చేయడం అంటే తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్నే తక్కువ చేయడమేనని. బాధ్యత ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాబోయే రోజులలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని వారు డిమాండ్ చేశారు.

## భద్రాచలంలో ఫైవ్ లైన్స్ యూత్ మానవత్వం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:** పట్టణంలోని రాజుపేట కాలనీలో గల ఫైవ్ లైన్స్ యూత్ తమ మానవత్వంతో ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. లివర్ వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్రుగొండ నాగరాజు కుటుంబానికి ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు అందించి దాతృత్వాన్ని చాటారు. గత నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు ఆరోగ్య స్థితి విషమించడంతో వైద్యులు హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. కానీ పేదరికం కారణంగా అధిక ఖర్చు భరించే స్థోమతలేక నాగరాజు భార్య అరుణ సోషల్ మీడియా ద్వారా ప్రజలను సహాయం కోరారు. ఆ విజ్ఞప్తిని గమనించిన యువకులు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. యువతలో ఇలాంటి సేవాధోరణి ప్రతి ఒక్కరిలో ఉండాలని స్థానికులు ప్రశంసించారు. నాగరాజు భార్య, తల్లి ఫైవ్ లైన్స్ యూత్ చేసిన మానవతా సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో యూత్ సభ్యులు రావుల అనిల్ కుమార్, కింతాడ మణికంఠ, నూకల కిరణ్, కిషోర్ చంద్రకాంత్, పృధ్వీరాజ్, ఈశ్వర్, సుమంత్, దుర్గాప్రసాద్, గౌతమ్, సంతోష్ పాల్గొన్నారు. పెద్దలు మార్కాపురం సీతారాములు, వీరభద్రం, స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

## దసరా సెలవులు

- ఇంటి బాట పట్టిన విద్యార్థులు



**ఇల్లెందు, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** తెలంగాణలో అతిపెద్ద పండుగలైన బతుకమ్మ, దసరా ను పురస్కరించుకోని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు అక్టోబర్ 3 వరకు సెలవులను ప్రకటించింది. సెలవుల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన విద్యార్థులు ఇంటి బాట పట్టారు. శనివారమే కొంతమంది విద్యార్థులు ఇళ్లకు చేరుకోగా మరి కొంతమంది విద్యార్థులు ఆదివారం ఇళ్లకు పయమయ్యారు. 13 రోజులు సెలవులు రావడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పండుగను జరుపుకునేందుకు తమ తమ ఇళ్లకు బయలుదేరారు. ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం కానున్న బతుకమ్మ వేడుకలపై అమ్మాయిలు శనివారం రోజే తమ తల్లిదండ్రులను పిలిపించుకోని ఇంటి బాట పట్టారని హాస్టల్ వార్డెన్ లు తెలిపారు. విద్యార్థులు సెలవులను సద్వినియోగం చేసుకోవాలని వర్షాలు నేపథ్యంలో వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో సరదా కోసమైనా ఈతకు వెళ్లొద్దని ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులకు సూచించారు.

## దసరా పండగ వస్తుంది

- జిపి కార్మికుల వేతనాలు విడుదల చేయండి.
- జి పి వర్కర్స్ యూనియన్
- (ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి డి ప్రసాద్ డిమాండ్

**టేకులపల్లి,సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** తెలంగాణలో ప్రాముఖ్యత కలిగిన పండుగలలో దసరా పండుగ ఒకటి ఇది తెలంగాణ ప్రజలు కార్మికులు ఇతర శ్రమజీవులు ఘనంగా జరుపుకునే దసరా పండగ కావున గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ప్రసాద్ ఒక ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు.గ్రామపంచాయతీలలో బడుగు బలహీన వర్గాల పేదలు గ్రామపంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీలను శుభ్రపరుస్తూ వారు చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు అని వారు ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు సుమారుగా మూడు నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఈ దసరా పండుగ సందర్భంగా వాటిని విడుదల చేయడం మూలాన కార్మికుల కుటుంబాలు అన్ని రకాల ప్రజలతో పాటు పండగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారని అన్నారు. కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఉందని కావున సంబంధిత అధికారులు వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు విడుదల చేయకపోతే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు )ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.


## ఈనెల 28 వతేదీ చలో భద్రాచలం

- లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి.



**టేకులపల్లి,సెప్టెంబర్21,ప్రజాజ్యోతి:** బాడీలను ఎస్టీ బబితా నుంచి తొలగించాలని ఉద్దేశ్యంతో ఈ నెల 28న చలో భద్రాచలంను విజయవంతం చేయాలని తడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తీ సత్య నారాయణ పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వివిధ ఆదివాసీ సంఘల నాయకులు సమావేశంలో ఆదివారం చలో భద్రాచలం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ జేఏసీ ఏర్పాటు చేస్తున్నరని అన్నారు. విద్యా, ఉద్యోగలలో ఆదివాసీలకు అన్యాయం జరగుతుందని, లంబాడీలను రాజకీయ లబ్ధికోసమే ఎస్టీ జబితాలో చేర్చరాని అన్నారు. ఆదివాసీల ధర్మపోరాటని ఆదివాసీలు పెద్ద ఎత్తున చలో భద్రాచలం కార్యక్రమాని తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యమంలో ఆదివాసీ నాయకులు ఈసాల ఉపేంద్రబాబు, చింతా శాంత కుమారి, ఇర్ప లక్ష్మీనారయణ, ఊకే రామకృష్ణ, ఎదలపల్లి బాబు, మండలంలోని ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ముంచిన అకాల వర్షం



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్21,ప్రజాజ్యోతి:** మండలంలో కురిసిన అకాల వర్షం మొక్కజొన్న రైతులను నిండా ముంచింది.సాయంత్రం సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై కుండపోత వర్షం కురిసింది. వర్షపు నీటి బరువుకి,బలమైన వీదురు గాలి కి కర్నెగూడెం గ్రామానికి చెందిన గోగ్గిల శ్రీనివాసరావు మొక్కజొన్న చేను పూర్తిగా నేలమట్టమయింది. సాగు చేస్తున్న మొక్కజొన్న రైతులను పూర్తిగా నష్టపరిచిన అకాల వర్షం దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు, ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఇల్లెందులో కుండపోత వర్షం

- ఉరుములు మెరుపులతో దద్దరిల్లిన ఇల్లెందు ప్రాంతం
- పిడుగుపాటుతో జేకే ప్రాంతంలో పలు ఇళ్లలో కాలి పోయిన ఫ్యాన్లు టీవీలు, గృహపకరణాలు





**ఇల్లెందు, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల సూర్యుడు ప్రతాపంతో ప్రజలను ఉక్కపోతుతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఒక్కసారిగా ఆకాశంలో మేఘావృతమై వరుణ దేవుడు ఉరుములు మెరుపులతో కూడిన కుండపోత వర్షాన్ని కురిపిస్తూనే ఉన్నాడు. వర్షంతో ఉక్కపోతు నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. భారీ వర్షం నేపద్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. పురవీధులు జలమయంగా మారాయి. వరుణుడి ప్రతాపంతో భారీగా కురుస్తున్న వర్షం వల్ల ఆడపడుచుల పూల పండుగ జరుపుకోవడం కొంచెం కష్టంగా మారింది. తీరక పూలతో అందంగా పేర్చుకున్న బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేద్దామనుకునే ఆడబిడ్డలు కాసింత నిరుత్సాహపడుతున్నారని చెప్పొచ్చు. వరుణ దేవుడు శాంతించాలంటూ వేడుకుంటున్నారు.

### పిడుగుపాటుతో కాలిపోయిన ఫ్యాన్లు టీవీలు గృహపకరణాలు

ఇల్లెందులోని సింగరేణి జెకె సిఈఆర్ క్లబ్ ప్రాంతంలో కుండపోత వర్షం నేపథ్యం లో పిడుగుపాటుతో ఆ ప్రాంతంలోని పలు ఇండ్లు, సింగరేణి క్వార్టర్స్, ఇళ్లలోని టీవీలు, ఫ్యాన్లు, గృహోపకరణాలు కాలిపోయాయి. ఒకవైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం మరోవైపు ఉరుములు మెరుపులతోపాటు పిడుగులు పడుతుండడంతో ఈ ప్రాంత ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు.

# నేడు ప్రపంచ గులాబీ దినోత్సవం




**చర్ల, సెప్టెంబర్ 21:(ప్రజా జ్యోతి ):** క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 22న రోజ్ డే జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ రోగులకు వారికి ప్రేరణగా నిలిచిన మెలిండా రోజ్ పేరు మీద ఈ రోజు రోజ్ డే అని పేరు పెట్టారు. ఈ రోజు క్యాన్సర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంపై క్యాన్సర్‌తో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడానికి ముఖ్యమైనదిగా భావిస్తారు . క్యాన్సర్‌తో పోరాడుతున్న రోగులకు అవసరమైన ప్రేమ, ఆప్యాయత సంరక్షణను సూచించే విధంగా గులాబీ పువ్వు గుర్తును కేటాయించి ఈ రోజును జరుపుకోవడానికి ఎంపిక చేసారు . క్యాన్సర్ బారిన పడిన వారి పట్ల మనం చూపించే ప్రేమ , మద్దతును అలాగే వారిపట్ల కృతజ్ఞతను చూపించడానికి ఇది ఒక అవకాశం అని కూడా భావిస్తారు.క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలకు రోజ్ డే ఒక ముఖ్యమైన రోజు గా భావించి క్యాన్సర్ ని జయించి బయటపడిన వారు మిగతావారిలో ఆత్మస్థైర్యం నింపటానికి సహాయపడేలా అలాగే క్యాన్సర్ రోగుల పట్ల తమ ప్రేమను చూపించడానికి క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వాటి ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించటానికి దోహదపడుతోంది. క్యాన్సర్ లో కూడా అనేక రకాల ఉంటాయి వాటికీ ప్రత్యేకమైన లక్షణాలను కలిగి ఉంటాయి.(క్యాన్సర్‌కు సాధారణ ప్రమాద కారకాలుగా జన్యు పరమైనవి, పర్యావరణ కాలుష్యం, ధూమపానం, రేడియేషన్ కి గురికావడం, ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయకపోవటం, వంటివి కూడా ఈ కాన్సర్ రావటానికి కారకాలనీ వైద్యనిపుణులు చెపుతున్నారు .ఒక్కసారి ఈ కాన్సర్ వ్యాధి బారిన పడితే వారికి క్యాన్సర్ శస్త్రచికిత్స లో కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ లాంటి పద్ధతులతో చికిత్సలు ఉన్నాయి అని వాటిద్వారా కాన్సర్ బారినుండి బయట పడవచ్చుఅని వైద్యులు సూచిస్తున్నారు . క్యాన్సర్ రోగులకు కౌన్సెలింగ్ మానసిక చికిత్సలు కూడా చాలా ముఖ్యమైనవి అని పోషకాహారం శారీరక కార్యకలాపాలు కూడా ఈ వైద్య ప్రక్రియలో సహాయపడతాయి అని కావున అందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ఫాస్ట్ ఫుడ్డు, జంక్ ఫుడ్ ,కూల్డ్రింక్స్ వినియోగాన్ని తగ్గించి సరైన ఆహారపు అలవాట్లు శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత ఉండేలా చూసుకుని మన ఆహారంలో ఆకుకూరలు ఫైబర్ ఉన్న వాటిని ఎక్కువగా తీసుకోవడం వలన చాలావరకు అందరు క్యాన్సర్ బారి నుండి తప్పించుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# కార్పొరేషన్ పరిధిలో కోతుల దాడులు

- **గాయాల పాలవుతున్న పలు వార్డులలోని ప్రజలు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డులలో కోతుల దాడులలో ప్రజలు గాయాల పాలవుతున్నారు. నివారించాల్సిన కార్పొరేషన్ అధికారులు అటువైపుగా ఆలోచన చేసినట్లు దాఖలాలు లేవు. ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్ కమిషనర్ కు అదనపు బాధితులు పెరగడంతో సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మొన్న కార్పొరేషన్ లో కాంట్రాక్ట్ వర్కర్ గా పనిచేస్తున్న శ్రవణ్ కుమార్ అనే వ్యక్తిపై కోతులు దాడి చేయడంతో కాలు ప్యాక్చర్ అయింది. ప్రస్తుతం అతను గవర్నమెంట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. ఇలా కోతుల దాడిలో చాలా మంది గాయాలపాలు అవుతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి కోతులను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- **భీమా సౌకర్యం, సబ్సిడీ రుణాలు అందించాలి**
- **ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** కార్లు, ట్రాక్టర్లు, లారీ తదితర భారీ వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని కోరారు.లక్ష్మీదేవిపల్లి మండలం, పాలకేంద్రం ఏరియాలో ఆదివారం జరిగిన కొత్తగూడెం ఏరియా వాహన మెకానిక్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి అతిధిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ మెకానిక్లకు ఆదాయ భరోసా లేకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీగా వచ్చే అరకొర ఆదాయం పేదలైన మెకానిక్ కుటుంబాల కడుపునింపడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రాకతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నైపుణ్యత పెంచేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణతోపాటు ఆధునిక పరికరాల కొనుగోలుకు బ్యాంకులద్వారా వంద శాతం సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా భీమా చెల్లించాలని, విధినిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల సహాయం అయించాలని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. నయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళనలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు గెడ్డాడు నగేష్, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, ఎండి యూసుఫ్, తోట రాజు, యూనియన్ నాయకులు గౌస్, అంజి రెడ్డి, అన్వర్ ఖాన్, నాగబాబు, కృష్ణ, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలోని పలు గ్రామంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ



**టేకులపల్లి, సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి:** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆదివారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.మండలంలోని అన్ని గ్రామంలో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ ,'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా..అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, మహిళాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో హెల్త్ క్యాంప్

- **234 మంది రోగులకు పరీక్షలు – కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో తదితర విభాగాల్లో సేవలు**



**కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 21:** ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు సింగరేణి సంస్థ ఎంతో కృషి చేస్తోందని సింగరేణి చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రెనోవా హాస్పిటల్ నిపుణులైన వైద్యులు ఇందులో పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. సింగరేణి ఉద్యోగులు , కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 234 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.కార్డియాలజీ విభాగంలో 59 మంది, యూరాలజీ 34 మంది, గ్యాస్ట్రోఎంటరాలజీ 52 మంది, న్యూరాలజీ 80 మంది, నెఫ్రాలజీ 9 మంది పాల్గొన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా మేరకు ఏర్పాటు చేశామని సీ ఎం ఓ తెలిపారు.అడిషనల్ సీఎంవో శ్రీమతి ఉష గారు పర్యవేక్షణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.విశ్వమేది , సైకియాట్రిస్ట్ , డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్21. ప్రజాజ్యోతి:** ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలతో పాటు మర్కోడు పరిధిలోని బొడ్రాయి సెంటర్,రామాలయం, కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో,జిన్నెలగూడెం మండల పరిధిలో పలు గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో చెప్పట్ల తో బతుకమ్మ ప్రాంగనాలు కరెంట్ కాంతులు నడుమ ఎంతో వైభవం గా చేశారు.

# గంజాయి కేసుల్లో ఐదుగురు అరెస్ట్ : డీఎస్పీ



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ):** కొత్తగూడెం పట్టణంలో గంజాయి వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు డీఎస్పీ రెహమాన్ వెల్లడించారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ముగ్గురు, టూటౌన్ పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి జైలుకు తరలించామని ఆయన తెలిపారు. మేదరబస్తీకి చెందిన అజ్మీరా లోకేష్, ప్రగతినగర్‌కు చెందిన సయ్యద్ ఖలీద్ అలియాస్ చోటు, శ్రీనగర్ కాలనీకి చెందిన కుక్కలా భాస్కర్‌లను పట్టుకుని, వారి వద్ద నుండి 50 గ్రాముల గంజాయి స్వాధీనం చేసినట్టు వివరించారు. పట్టణంలో గంజాయి వ్యాప్తి, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాయని డీఎస్పీ చెప్పారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు దెబ్బతింటుందని, ఎవరూ ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనరాదని ఆయన హెచ్చరించారు.

# పువ్వులను పూజించి ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ : బండారి



**కొత్తగూడెం,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** కార్పొరేషన్ పరిధిలోని కూలీలైన లో ఎంగిలి పూల బతుకమ్మ పండుగ తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బండారి మాట్లాడుతూ బతుకమ్మ పండు గ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని అన్నారు.ప్రతి పల్లెలో ఎంగిలి పూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు పాటు గౌరమ్మను కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణది అని తెలిపారు.ఈ బతుకమ్మ పండుగ వేడుకల్లో తిరుపతి, రామకృష్ణ, వాసు,రజనీ కాంత్,రాజు తిరుపతి, కాళీ,మరియు రూప బండారి, సౌజన్య, మునిగ సుజాత,సృజన, రాజ్యలక్ష్మి, స్రవంతి, సంధ్య,రజిత, పద్మా, ఎం. సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వాన, విపరీతమైన గాలి, ఉరుములు, పిడుగులు

- **నేలరాలిన మొక్కజొన్న..**

**గుండాల, ప్రజా జ్యోతి :** మండల వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి కుండపోత వాన కురిసింది. పొద్దంతా ఎండ కొట్టి కాసేపట్లోనే వాతావరణంలో మార్పు వచ్చి ఉరుములు, మెరుపులు, పిడుగులతో వర్షం దంచి కొట్టింది. కాచనపల్లి గ్రామానికి చెందిన జర్పుల కిషన్ అనే రైతుకు చెందిన మొక్క జొన్న చేను సమీపంలో ఉన్న భారీ వృక్షాలు నేలరాలి పంటలో పడ్డాయి.ఈదురుగాలికి మొక్క, పత్తి చేను నేలరాలింది. చేతికి వచ్చిన మొక్కజొన్న పనికిరాకుండా పడిపోవడంతో ఆ రైతు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదనతో వేడుకుంటున్నాడు.శనివారం రాత్రి నుంచి కాచనపల్లి తో పాటు పలు గ్రామాలకు సుమారు 9 గంటలపాటు కరెంటు సరఫరా నిలిచిపోయింది.





## ఐకమత్యం, సోదరభావంతో బతుకమ్మ పండుగ దిగ్విజయంగా జరుపుకోవాలి

- బతుకమ్మ నిమర్జనంలో సైతం జాగ్రత్తలు తప్పనిసరి
- ఈ బయ్యారం ఎస్ఐ సురేష్



**పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** పూల పండుగ బతుకమ్మ – తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని ఈ బయ్యారం ఎస్సై సురేష్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ – స్త్రీశక్తిని ప్రతిబింబించే వేడుక అన్నారు. కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో బతుకమ్మ జరుపుకోవాలన్నారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో కూడా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఐకమత్యం, సోదరభావంతో బతుకమ్మ పండుగ దిగ్విజయంగా జరుపుకోవాలన్నారు.

## మోడీ నేతృత్వంలో కొత్త చరిత్ర మొదలవుతుంది

- బిజెపి మండల అధ్యక్షులు శివప్రసాద్



**పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** రేపటినుండి భారతదేశంలో జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, ప్రధాని మోదీ నేతృత్వంలో కొత్త చరిత్ర మొదలవుతోందని బిజెపి మండల అధ్యక్షులు శివప్రసాద్ అన్నారు. ఆదివారం సాయంత్రం పినపాక మండలం దుగినేపల్లి గ్రామం వద్ద ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొని వచ్చిన జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుం దన్నారు. సోమవారం నుంచి నూతన జీఎస్టీ శ్లాబ్ రేట్లు అమల్లోకి రానున్న నేపథ్యంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మోదీ నేతృత్వంలో అమలవుతున్న జీఎస్టీ సంస్కరణలు ఆత్మనిర్భర్ భారత్ క్ కు మరింత ఊతమిస్తాయన్నారు. రేపటినుండి దేశమంతా సం తోషపడే జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని దీనితో భారతదేశంలో, రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందన్నారు. జీఎస్టీ 2.0సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయని ఆయన అన్నారు. రాబోయ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏమిటో చూపిస్తామని తెలిపారు.

## జిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు





**కొత్తగూడెం, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** కొత్తగూడెం మహిళామణుల కోసం డ్రా. జిఎస్ఆర్ చారిటబులట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీనగర్ జనహిత ప్రాంగణంలో బతుకమ్మ తొలిరోజైనా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఆదివారం డా. గడల శ్రీనివాస్ ఏర్పాటు చేశారు.కొత్తగూడెం చుట్టుపక్కల పరిసరాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మల మహిళలు తీసుకొని వచ్చారు. తెలంగాణలో మహిళలకు పెద్ద పండుగ అయిన బతుకమ్మ వేడుకలు జనహిత ప్రాంగణంలో మహిళలు ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకలు ఈనెల 21 నుంచి 29 వరకు నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.

# బతుకమ్మ వేడుకలకు వరుణుడి అడ్డంకి

- ఆడపడుచుల ఆటపాటలకి నిరాశ పరిచిన వర్షం
- ఇల్లందులో మహిళల ఆట.. పాట



**ఇల్లెందు, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** ఏడాదికి ఒకసారి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఎంతో అట్టహాసంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలకు మొదటి రోజు వరుణుడ అడ్డంకిగా నిలిచాడు. ఇల్లందులో ఆదివారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ఎంతో భక్తిశ్రద్ధలతో తీరొక్క పూలతో పేర్చుకున్న బతుకమ్మలు చాలావరకు ఇళ్లకే పరిమితమయ్యాయి. పట్టణంలోని కొన్ని బస్తీలలో రహదారులపై వర్షం నీరు ప్రవహిస్తుండడంతో బతుకమ్మలు పెట్టే వీలు లేకుండా పోయింది. ఆటపాటలతో సందడి చేద్దామనుకున్నా మహిళల మోములో నిరాశ నిస్పృహలు అలుముకున్నాయని చెప్పొచ్చు. వరుణ దేవుడు ఏ మాత్రం విరామం ఇవ్వకపోవడంతో ఆడబిడ్డల పూల పండుగ వేలవేలపోయిందని చెప్పొచ్చు. వర్షం కొంత తగ్గుముఖం పట్టడంతో మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మహిళలు సాంప్రదాయ దుస్తులతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా స్థానిక జెకె కాలనీలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో బతుకమ్మలను నిర్వహించగా ప్రత్యేకంగా అలంకరించి తీసుకొచ్చిన టువంటి మహిళా సోదరీమణులకు ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, మిర్యాల ఫౌండేషన్ లు లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. అనంతరం మహిళా సోదరీమణులకు ఆర్యవైశ్య మహాసభ ఇల్లందు మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, అను, కండె రమేష్, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, సైఫా రాజశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, వ్యామసాని రవి, గౌరిశెట్టి నగేష్, మనోహర్, పుల్లఖండ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదలైన ప్రకృతి పండుగ

- ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఆడబిడ్డల సంబరాలు







**అశ్వారావుపేట, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మపండుగ.. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని అందుకే బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ అంటారు. బతుకమ్మ అంటే మనిషి ప్రకృతితో మమేకం అయ్యే అత్యంత అరుదైన అద్భుతమైన పండుగ నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూ వాడా పూలజాతరతో సందడి చేస్తోంది.అశ్వారావుపేటలోని కన్యక పరమేశ్వరి ఆలయం. శ్రీ కోదండ రామాలయం, జంగారెడ్డిగూడెంలోని శ్రీ షిర్డీసాయిబాబా మందిరం వద్ద బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ తో ఆడపడుచులు సందడి చేశారు. బతుకమ్మ వేడుకలు ఎంగిలిబతుకమ్మ మొదలుకొని సద్దుల బతుకమ్మవరకు 9 రోజుల పాటు వైభవంగా కొనసాగను న్నాయి.తెలంగాణలో పెత్తకమాస అని పిలుచుకునే మహాలయ అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలైతుంది, నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. ఇలా రోజుకోరీతిలో నైవేద్యాలు మారుతుంటాయి.పితృకార్యాలు నిర్వహించిన తర్వాత బతుకమ్మను పేర్చుతారని, అందుకే దీనికి 'ఎంగిలి బతుకమ్మ' అనే పేరొచ్చినట్లు చెప్తారు. బతుకమ్మను పేర్చడానికి సేకరించిన పూలను పరమపవిత్రమైనవిగా భావిస్తారని, పూలను బతుకమ్మగా పేర్చేటప్పుడు కత్తితో కోసినా, నోటితో కొరికినా అపూలు ఎంగిలవుతాయి. పూర్వకాలంలో కొందరు మహిళలు నోటితో కొరికి పేర్చడంతో అప్పటి నుంచి పెత్తరమాస సందర్భంగా ఆడే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని అంటారని ఓ ప్రతీతి.

## భద్రాద్రి హరిహర క్షేత్రాన్ని దర్శించిన హైకోర్టు జడ్జి భీమపాక నగేష్



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:** తెలంగాణ హైకోర్టు జడ్జి భీమపాక నగేష్ కుటుంబ సమేతంగా ఆదివారం భద్రాద్రి హరిహర క్షేత్రాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు పరివట్టం కట్టి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శబరిగిరీశుని ఆలయ పూజారి నంబూద్రి అరుణ్ రామచంద్రన్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు సంతోష్ శర్మ పుష్పార్చన చేసి వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాబోయే మండల దీక్షాకాలం, కార్తీక మాస దీక్షల కోసం అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయనకు తెలిపారు.

## అండగా నిలిచి...దాతృత్వం చాటి



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామంలో ఆదివాసీలకు స్థానిక పాత్రికేయుడు జక్కుల రాంబాబు అండగా నిలిచి దాతృత్వం చాటారు. మండలంలోని బచ్చువారి గూడెం గ్రామ పంచాయతీలోని రేగళ్ల గ్రామంలో సుమారు 50 మంది గిరిజన కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, దుప్పట్లు తన సొంత డబ్బులతో అందించి వారికీ అండగా నిలిచి పలువురికి ఆదర్శంగా నిలిచారు. సందర్భంగా ఆయన పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న వారికి తనకు చేతనైన సహాయం చేయాలన్న తలంపుతోనే వారికి అండగా నిలబడ్డానన్నారు. అవసరం వచ్చిన ప్రతిసారి అవకాశం ఉన్నంతవరకు సహాయం అందిస్తానన్నారు.